

**తక్షణమే అమెరికా వీడండి**

నెల దాటితే జైలు, జరిమానా

అక్రమ వలసదారులకు అమెరికా ప్రభుత్వం హెచ్చరిక

› 7


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


సోమవారం MONDAY 14.4.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 289 ‖ వెల (Price) రూ.6.50 | పాడ్యమి


సోమవారం, సూర్యోదయం: 6-01, సూర్యాస్తమయం: 6-32. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి ఉదయం 8-25 వరకు, తదుపరి విదియ. నక్షత్రం: స్వాతి రాత్రి 12-13 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 7-35 నుంచి ఉదయం 9-09 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-41 నుంచి పగలు 1-31 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: పగలు 2-18 నుంచి సాయంత్రం 4-06 వరకు.



రజతోత్సవ సభ-13

## అంబేద్కర్ స్ఫూర్తి.. రజతోత్సవ రణగీతి

పీడితుల సంకెళ్లు తెంచి, జాతికి వేకువలా నిలిచిన నీలి సూర్యుడు అంబేద్కర్. మానవ గౌరవ గీతాన్ని సందేశంగా పంచిన మహామానవుడు అంబేద్కర్. ఆధిపత్యవాదుల 'మెజార్టీ' దురహంకారాన్ని తుత్తునియలు చేసి.. బలహీనుడికి గొంతుకనిచ్చిందీ, ఆ హక్కుకు రక్షణ కల్పించిందీ అంబేద్కర్. ఎవరి రాత ఈ దేశ తలరాత మార్చిందో.. ఆ రాజ్యాంగ నిర్మాత పుట్టినరోజు నేడు. 'రాష్ట్రం ఏర్పాటుకు పార్లమెంట్ తీర్మానం చేస్తే సరిపోతుంది' అన్న అంబేద్కర్ మాటే.. తెలంగాణకు బాటలు పరిచింది. అసెంబ్లీలో మెజార్టీ మద్దతు లేకపోయినా తెలంగాణ రాష్ట్రం సాకారమవడానికి కారణమైంది.

బాబాసాహెబ్ బాట.. బీఆర్‌ఎస్ పోరుబాట.. మూడున్నరకోట్ల జనుల మూకుమ్మడి కాంక్షతోనే రాష్ట్రం సిద్ధించింది. తెలంగాణ రాదేమోనని దిగులు మేఘాలు, అనుమానపు కారుమబ్బులు కమ్ముకున్నప్పుడల్లా.. భవితపై ఆశల్ని రేకెత్తించి, చైతన్యపరిచింది బీఆర్‌ఎస్. చేతులడ్డుపెట్టి ఉద్యమజ్యోతిని కాపాడుకుంటూ వచ్చింది బీఆర్‌ఎస్. వలసవాద కుతంత్రాలను ఛేదించి.. ఢిల్లీ పార్టీలను తలవంచేలా చేసింది. అహింసామార్గంలో గెలిచి చూపించింది బీఆర్‌ఎస్.

మరో 13 రోజుల్లో బీఆర్‌ఎస్ 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నది. ఒక ప్రాంతీయ పార్టీకి అది అసాధారణ విషయం. మఖిలో పుట్టి పుబ్బలో పోతదంటూ వ్యతిరేకులు చేసిన ప్రచారాన్ని పటాపంచలు చేసి, రెండున్నర దశాబ్దాలుగా జనం గుండెల్లో చెక్కుచెదరకుండా నిలిచింది బీఆర్‌ఎస్. సమకాలీన దేశ రాజకీయాల్లో వినూత్న పంథా కలిగిన ప్రబలశక్తి బీఆర్‌ఎస్.. రజతోత్సవాలకు సన్నద్ధమవుతున్నది. ఏప్రిల్ 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బహిరంగసభతో వేడుకలను ప్రారంభిస్తున్నది. ఇంటిపార్టీ పాతికేండ్ల పండుగకు యావత్ తెలంగాణ ముస్తాబవుతున్నది.

# జాబ్‌లెస్ క్యాలెండర్!

## 16 నెలల్లో ఒక్క కొత్త నోటిఫికేషనూ ఇవ్వని కాంగ్రెస్ సర్కార్

**కాంగ్రెస్ పాలనలో 'కల్పన'గానే ఉద్యోగాల కల్పన**

**ఆరువేలిచ్చి.. 60 వేల ఉద్యోగాలిచ్చినట్టు పోజులు**

**మార్చి 30 లోపు ఖాళీల వివరాలివ్వాలని టీజీపీఎస్సీ లేఖ.. పదే పదే కోరినా స్పందించని ప్రభుత్వం!**

**ఇండెంట్ ఇవ్వకుండా నోటిఫికేషన్లకు మోకాలడ్డు!**

**ఒక్క కొలువూ భర్తీచేయని జాబ్ క్యాలెండర్‌గా రికార్డు**

**మరోవైపు రిటైర్మెంట్లతో 9 వేల ప్రభుత్వ పోస్టులు ఖాళీ**

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ): అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో మొత్తం 20 రకాల నియామకాలకు సంబంధించిన షెడ్యూల్‌తో కూడిన జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీ వేదికగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. కానీ, ఈ ఏడాది కాలంలో ఏ ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల కాలేదు. మరోవైపు, 2025-26 ఆర్థిక సంవత్సరం వచ్చింది. కానీ, కొత్తగా ప్రకటించాల్సిన జాబ్ క్యాలెండర్ మాత్రం రాలేదు. ఇస్తే సంవత్సరం మొదట్లో జనవరిలో ఇవ్వాలి. లేదా ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే ఏప్రిల్ 1న ఇవ్వాలి. జనవరి ఒకటి పోయింది. ఏప్రిల్ ఒకటి కూడా గడిచిపోయింది. కానీ, కొత్త జాబ్ › 11వ పేజీలో

'పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. ఈ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తూనే ఉన్నాయి. అది ఏ స్థాయికి వెళ్లిందంటే.. ఒకప్పుడు నోటిఫికేషన్ల కోసం ధర్నాలు చేసిన పరిస్థితి నుంచి.. నోటిఫికేషన్లు చాలిక ఆపండంటూ నిరుద్యోగ యువతీ, యువకులు ఆందోళనలు చేసే పరిస్థితికి వచ్చింది. నోటిఫికేషన్లు పెద్దఎత్తున వస్తున్నాయి. ఒకదానికి, మరోదానికి గ్యాప్ ఇవ్వండి అని డిమాండ్ చేసే పరిస్థితి నెలకొన్నది.

రాజీవ్ యువ వికాసం ప్రారంభ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పిన మాట ఇదీ..


మార్చి 31లోగా శాఖల వారీగా ఉద్యోగ ఖాళీల వివరాలివ్వండి. రాబోయే ఏడాదిలో ఏ శాఖలో ఎన్ని పోస్టులను భర్తీ చేయవచ్చో ఆ వివరాలు సమర్పించండి. నోటిఫికేషన్లు ఇచ్చేందుకు మేం ఏర్పాట్లు చేసుకుంటాం. మే నుంచి వరుసగా నోటిఫికేషన్లు ఇస్తాం.

.. ఇది ప్రభుత్వానికి టీజీపీఎస్సీ రాసిన లేఖ

ఒకవైపు.. నోటిఫికేషన్లు ఎక్కువై నిరుద్యోగులే వద్దంటున్నారని మాటలు

మరోవైపు.. ఖాళీల వివరాలు ఇవ్వకుండా నోటిఫికేషన్లకు పరోక్షంగా మోకాలడ్డు

ఇదీ కాంగ్రెస్ సర్కారు రీతి! ద్వంద్వనీతి!







125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏడాదిన్నరగా తాళం కూడా తీయని కాంగ్రెస్ ప్రభుత్వం.. బీఆర్‌ఎస్ హెచ్చరికలతో ఎట్టకేలకు దిగివచ్చింది. అంబేద్కర్ జయంతి వేడుకల కోసం ప్రాంగణంలో ఏర్పాట్లు చేసింది.

## బీఆర్‌ఎస్ హెచ్చరిక ప్రభుత్వంలో కదలిక

**ఎట్టకేలకు దిగివచ్చిన రేవంత్ సర్కార్**

**125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు**

**గేట్లు తెరిచి శుభ్రం చేయించిన అధికారులు**

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ గేట్లకు తాళాలు.. నివాళిపై ఆంక్షలు** › 11

## 'దళిత్ స్టడీస్'కు కాంగ్రెస్ తాళం!

- బీఆర్‌ఎస్ హయాంలోనే సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ నూతన భవనం పూర్తి › 11
- నేటికీ ప్రారంభించని రేవంత్ సర్కార్
- కేసీఆర్‌కు పేరొస్తుందనేనా నిర్లక్ష్యం?
- రూ.25 కోట్లతో 6 అంతస్థుల్లో భవనం
- ముందు 27 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం
- ఢిల్లీ విజ్ఞాన్‌భవన్‌లాగా ఆడిటోరియం
- దళితుల స్టడీ, రీసెర్చ్, శిక్షణకు దోహదం



మల్కాజిగిరిలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన బీఆర్‌ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. వేదికపై ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్‌ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

# రేవంత్‌ను నమ్మి తెలంగాణ ఆగం

- అసంబద్ధ హామీలతో సంక్షోభంలో ప్రజల జీవితాలు
- మోసకారి కాంగ్రెస్‌ను నమ్మితే రోల్డ్ గోల్డ్ కూడా రాదు
- రాష్ట్రంలో రేవంత్ తప్ప వేరెవరూ సంతోషంగా లేరు
- తెలంగాణపై కేసీఆర్‌కు ఉండే ప్రేమ ఢిల్లీ పార్టీలకు లేదు
- ఇక ఎన్నిక ఏదైనా ఆ పార్టీలకు కర్రుకాల్చి వాత పెట్టాలె
- మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎండను సైతం లెక్క చేయకుండా తరలివచ్చిన శ్రేణులు
- కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన పలువురు నేతలు

ఒక పార్టీగా బీఆర్‌ఎస్ 25 ఏండ్ల ప్రయాణంలో దాటిన మైలురాళ్లు ప్రతి కార్యకర్తకూ తెలుసు. తెలుగు రాష్ట్రాల్లో పాతికేండ్ల ప్రస్థానం దాటిన ప్రాంతీయ పార్టీలు రెండే. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ తెలుగుదేశం ఒకటైతే, తెలంగాణ ఆత్మగౌరవ బావుటాను హిమాలయాల ఎత్తుకు తీసుకెళ్లి, రాష్ట్రాన్ని సాధించి, అందరి కలను నెరవేర్చిన కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ రెండోది.

-కేటీఆర్

మేడ్చల్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ) : రేవంత్‌రెడ్డిలాంటి మోసపూరిత వ్యక్తిని నమ్మి తెలంగాణ రాష్ట్రం ఆగమైందని, రేవంత్‌లాంటి వారిని నమ్మితే ప్రజలకు గోల్డ్ కాదు కదా.. రోల్డ్ గోల్డ్ కూడా రాదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ చెప్పిన అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ ఇచ్చిన అసంబద్ధ హామీలతో ప్రజల జీవితాలు సంక్షోభంలో పడ్డాయని వాపోయారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మల్కాజిగిరిలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన బీఆర్‌ఎస్ రజతోత్సవ సన్నాహక సభలో కేటీఆర్ మాట్లాడారు. రెండు › 2వ పేజీలో

## 'ఉపాధి'కి కోత

- ప్రతి ఏటా తగ్గుతున్న బడ్జెట్ కేటాయింపులు
- 2021-22లో రూ.2,419 కోట్ల చెల్లింపు
- 2025-26లో ఇప్పటివరకు రూ.125 కోట్లే
- కొత్త నిబంధనలతో కేంద్ర సర్కారు కొర్రీలు
- ఉపాధికి దూరమవుతున్న లక్షల మంది పేదలు

**ఉపాధి పని దినాలు, వేతనాలు పెంచాలి**

- కేంద్రానికి పార్లమెంటరీ ప్యానల్ సిఫారసు



హైదరాబాద్, ఏప్రిల్ 13(నమస్తే తెలంగాణ): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్) లక్ష్యానికి కేంద్ర సర్కారు గండికొడుతున్నది. కూలీలకు పని కల్పించడం, నిరుపేదల కడుపు నింపేందుకు ఉద్దేశించిన ఉపాధి లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నది. ఉపాధి హామీ పథకంలో గతంలో ఎన్నడూలేని కొత్త విధానాలను తీసుకొస్తున్నది. ఫలితంగా ప్రతిఏటా లక్షల సంఖ్యలో నిరుపేద కూలీలు ఉపాధి పనులకు దూరమవుతున్నారు. ఉపాధి హామీ పథకం కింద పూర్తిచేసిన తెలంగాణకు హరితహారం, క్రీడా ప్రాంగణాలు, కల్లాలు, వైకుంఠధామాలకు సంబంధించి నిధులను కేంద్రం నిలిపివేసింది. ప్రతి సంవత్సరం జాబ్‌కార్డు ఉన్న › 14వ పేజీలో

## భూమి రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి

- **సర్వే చార్జీలన్నీ రైతులే భరించాల్సి ఉంటుంది**
- **భూ వివరాల కోసం ఒకేసారి వెబ్‌సైట్‌లోకి వెళ్లొద్దు**
- **నేటి నుంచి భూభారతి.. 3 మండలాల్లో పైలట్‌గా**
- **జూన్ 2 నాటికి రాష్ట్రమంతటా అమలుచేస్తాం**
- **వచ్చే ఎన్నికల్లో భూభారతి రెఫరెండం: పొంగులేటి**



హైదరాబాద్, ఏప్రిల్ 13(నమస్తే తెలంగాణ) : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భూభారతిని రెఫరెండంగా భావిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూ భారతితో భూ వివాదాల్లేని తెలంగాణ చూస్తామన్న నమ్మకాన్ని వ్యక్తంచేశారు. ఈ మేరకు సోమవారం బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకురావడంతోపాటు పోర్టల్‌ను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన మంత్రి పొంగులేటి భూభారతికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. తొలుత మూడు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలుచేయబోతున్నట్టు చెప్పారు. ఈ క్రమంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించిన తర్వాత › 3వ పేజీలో

## ధరల మోతలో మోదీ నంబర్‌వన్

- గ్యాస్, పెట్రో వాతలో ప్రధాని గ్లోబల్ రికార్డు
- ప్రపంచంలో ఎల్పీజీ రేటు భారత్‌లోనే ఎక్కువ › 10
- ప్రజల కొనుగోలు శక్తి ఆధారంగా 'గ్రోక్' వెల్లడి


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

| 12 గుడ్ల రిటైల్ ధర ₹ 60 | ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో | డ్రెస్డ్ స్కిన్‌తో కిలో |
|---|---|---|
| | 120 | 206 |
| | రిటైల్ లైవ్ బర్డ్ కిలో | స్కిన్‌లెస్ కిలో |
| | 142 | 234 |

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది


# ఫ్రీ బస్ రహస్యమా?

## ఆదాయం వస్తున్నదెంత?.. ప్రభుత్వం ఇస్తున్నదెంత?

**ఆర్టీసీ యాజమాన్యానికి కార్మిక సంఘాల జేఏసీ ఘాటు లేఖ**

- మహాలక్ష్మి స్కీం వివరాలను ఎందుకు బయటపెట్టరు?
- జీరో టికెట్ల పేరుతో ఎన్ని ఉద్యోగాలు తీశారో తెలుసా?
- ఆర్టీసీ విలీనాన్ని అడ్డుకుంటున్నదెవరో చెప్పరా?
- సీసీఎస్ డబ్బులు ఎవరు తిన్నారో బయటపెట్టగలరా?
- రెఫరల్ దవాఖానల ఖర్చులో చేతులు మారిందెంత?
- రిటైర్డ్ ఉద్యోగులకు 2017 పీఆర్సీ బకాయి ఎప్పుడిస్తరు?
- ఎలక్ట్రిక్ బస్సుల సబ్సిడీ ఆర్టీసీకి ఎందుకివ్వడం లేదు?
- ఎండీ సమాధానం చెప్పాలి: ఆర్టీసీ కార్మిక జేఏసీ

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ): 'మహాలక్ష్మి పథకంపై రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఎందుకు నిజాలను దాస్తున్నాయి? ఆ పథకంతో సంస్థకు వస్తున్న ఆదాయమెంత? ప్రభుత్వం రీయింబర్స్ చేసిందెంత? ఇప్పటికీ ఆ వివరాలు ఎవ్వరికీ తెలియని బ్రహ్మ రహస్యంగా ఎందుకు మిగిలాయి? ఎప్పటికప్పుడు వాటిని ఎందుకు బహిర్గతం చేయడం లేదు? ఎవరి మెప్పు కోసం యాజమాన్యం ఆ లెక్కలను దాస్తున్నది?' అని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, కో-చైర్మన్ కే హన్మంత్ ముదిరాజ్, వైస్ చైర్మన్ ఎం థామస్‌రెడ్డి, కన్వీనర్ ఎండీ మౌలానా, కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేశ్, బీ యాదగిరి ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ఇటీవల యాజమాన్యం ఇచ్చిన వివరణపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదివారం ఓ లేఖ రాశారు. టీజీఎస్‌ఆర్టీసీ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ పేరుతో విడుదలైన ఆ ప్రకటన ఎండీ పర్సనల్ ఆఫీసర్ ఇచ్చినట్టుగా › 13వ పేజీలో



## సన్నాల కొనుగోళ్లలో రభస

- మిర్యాలగూడలో మద్దతు ధర కోసం రైతుల పట్టు
- రూ.2,150 మించి చెల్లించేందుకు మిల్లర్ల ససేమిరా
- ధరపై వాగ్వాదం.. పరస్పరం దాడులు, ఫిర్యాదులు
- కలకలం రేపుతున్న మిల్లర్ల తీరు.. ప్రభుత్వం చోద్యం

› 8

## ఇద్దరు రైతుల ఆత్మహత్య

**ఆదిలాబాద్, ములుగు జిల్లాల్లో విషాదం**

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 473**

## ఢిల్లీకి సీఎస్

- **శాంతికుమారి వెంట దోబ్రియాల్, విష్ణువర్ధన్‌రెడ్డి మరో ఇద్దరు ఉన్నతాధికారుల పయనం**
- **హెచ్‌సీయూ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సాధికార కమిటీ సీరియస్**
- **ఇద్దరు ఉన్నతాధికారులపై కేసుకు సిఫారసు చేయవచ్చని సంకేతాలు.. యంత్రాంగం ఆందోళన**
- **న్యాయ సలహా కోసం హస్తినకు వెళ్లినట్టు ప్రచారం**



హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ): కంచ గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ భూముల్లో చెట్ల నరికివేతపై కేంద్ర సాధికార కమిటీ తీవ్ర ఆగ్రహంతో ఉందన్న ప్రచారం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు ప్రయత్నిస్తున్నట్టు కనిపిస్తున్నది. అటవీ చట్టాలను ఉల్లంఘించి 121 ఎకరాల్లో రాత్రికి రాత్రే చెట్లు నరికివేయడంతో జంతువులు రోడ్ల మీదికి వచ్చి కుక్కల బారిన పడుతున్నాయి. ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానంలో ఈనెల 16న కేసు › 13వ పేజీలో